తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

26 ఫిబ్రవరి 2025

సంపుటి : 244

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
26 ఫిబ్రవరి 2025
సంపుటి : 244
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## మార్చి 1 నుంచే కొత్త రేషన్‌కార్డులు

- ఎన్నోఏళ్ల కల నెరవేరబోతున్న వేళ..
- లక్ష కార్డులు పంపిణీ చేయనున్న అధికారులు

హైదరాబాద్,తరంగాలు

ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్తను అందించింది. గత పదేళ్లకు పైగా అన్ని అర్హతలు ఉన్న తెల్లరేషన్‌కార్డు లేకపోవడంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు మార్చి -మిగతా 2 లో

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడితే రాజీనామా చేస్తారా

ఈ ఎన్నికలను రెఫరెండంగా తీసుకుంటారా
సీఎం రేవంత్ కు ఎంపి రఘునందన్ రావు సవాల్



సిద్దిపేట,
ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే రాజీనామాకు రేవంత్ రెడ్డి సిద్ధమా అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సవాల్ విసిరారు. పనిచేశా.. ఓటు వేయమంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ ఎన్నికలను తన పాలనకు రెఫరెండంగా తీసుకుంటారా -మిగతా 2 లో



## ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా తెలంగాణ

### లైఫ్ సైన్సెస్ రంగంలో గణనీయమైన ప్రగతి

- హెల్త్ కేర్ రంగంలోనూ ఎంతో ముందున్నం
- ఫ్యూచర్ సీటీ , ఏఐ సిటితో పాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు
- దేశంలో ఎక్కువ పెట్టుబడులు ఆకర్షించే రాష్ట్రంగా తెలంగాణ
- బయో ఏషియా సదస్సుతలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, తరంగాలు

ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ -మిగతా 2 లో




## 27 న పట్టభద్ర, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు

- పోటాపోటీ నేతల రాకతో ముగిసిన ప్రచారం
- ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

నిజామాబాద్,
కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టబద్రులు, టీచర్ ఎమ్మెల్సీ స్ఠానాలకు ప్రచారం ముగిసింది. ఈనెల 27 న టీచర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్ఠానాలకు పోలింగ్ జరుగనుంది. గత 15 రోజులుగా ప్రచారాన్ని హోరెత్తించారు అభ్యర్థులు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికలకు దూరంగా ఉంది. పట్టభద్రుల స్ఠానంలో బీజేపీ, -మిగతా 2 లో



## హైదరాబాద్‌లో మోగుతున్న డేంజర్ బెల్స్

-గాలిలో తగ్గుతున్న నాణ్యత ప్రమాణాలు
-24న ఏకంగా 431 ఏక్యూఐ నమోదు
-సనత్‌నగర్‌లో పరిస్థితులు మరీ దారుణం

హైదరాబాద్,తరంగాలు

హైదరాబాద్ డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యంతో.. పరిస్థితి ఆందోళనకరంగా మారగా.. ఇప్పుడు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోనూ ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా.. సనత్‌నగర్‌లో పరిస్థితులు మరీ దారుణంగా మారాయి. సనత్‌నగర్‌లోని -మిగతా 2 లో



## గల్లంతైన వారి రక్షణకు చర్యలు

- ప్రమాదవశాత్తు ఘటనలపై విమర్శలు తగవు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

నల్లగొండ,
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం చోటు చేసుకుని మూడు రోజులు గడుస్తుంది. టన్నెల్‌లో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీపై ఇంకా స్పష్టత లేదు. రెస్క్యూ టీమ్స్ పలుమార్లు టన్నెల్‌లోకి వెళ్లి ముందుకు వెళ్లే పరిస్థితి -మిగతా 2 లో



## బండి సుధాకర్ గౌడ్ కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

కంఠమహేశ్వర స్వామి,రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

వర్ధన్నపేట ప్రతినిధి ,25ఫిబ్రవరి, తరంగాలు

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని గౌడ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం ఐనవోలు మండలంలోని పంతిని గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వచ్చే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ కు అవకాశం కల్పించాలని కోరుతూ కంఠమహేశ్వర స్వామి,రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఐనవోలు మండలం పంతిని గ్రామంలో జన్మించిన బండి సుధాకర్ గౌడ్ సముద్రం లాంటి కాంగ్రెస్ -మిగతా 2 లో



తరంగాలు
Tharangalu Daily News Paper

# ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా తెలంగాణ

(మొదటి తరువాయి)

రంగం భవిష్యత్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా-2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. మేము ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. ఎందరో శాస్త్రవేత్తలు, శాస్త్ర, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్ల సమూహాన్ని తయారు చేశాం. జీనోమ్ వ్యాలీని కూడా ఏర్పాటు చేసుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీతోపాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. దేశంలో ఇప్పుడు హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడే జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం. కోర్ సిటీ వెలుపల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకూ మాన్యుఫ్యాక్షరింగ్ హబ్‌ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతాం. ప్రపంచం నలుమూలాల నుంచీ పెట్టుబడులను ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్.. ఈ రెండు రింగ్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి ఏపీలోని సీ పోర్టుకు అనుసంధానించేందుకు ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తాం. బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో పని చేస్తున్నాం. నిన్ననే హైదరాబాద్‌లో అమెజాన్ సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది మా సహకారానికి నిదర్శనం. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, మా ప్రభుత్వ సహకారాన్ని అందుకోవాలని, మాతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలు అన్నింటినీ ఆహ్వానిస్తున్నాం. సులభమైన పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాలు, ఆశించినంత మద్దతు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదికలోనూ తెలంగాణ రూ. 1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాలలో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. గతేడాది లైఫ్ సైన్సెస్ రంగంలోనూ రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాం. దాదాపు 150పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు విస్తరించాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలు అభివృద్ధి చేస్తున్నాం. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని ఆశిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద కీలకమైన గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి. జర్మన్ కంపెనీ మి÷-టలెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్, జన్యు చికిత్సను ప్రారంభించింది. ఈ వేదిక పైనుంచి మరో నాలుగు బహుళజాతి కంపెనీలను మా పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నాం. 25 సంవత్సరాల్లో ఫార్మా తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్‌గా హైదరాబాద్ పేరు నిలుపుకుంది. గతేడాది ఏఐ హెల్త్‌కేర్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించాం. దేశవిదేశాల నుంచి బయో ఏషియా సదస్సుకు హాజరైన ప్రముఖుల గొప్ప మనస్సుకు అభినందనలు. మీరందరూ తెలంగాణను అనువైన వేదికగా ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నా. జీనోమ్ వ్యాలీ ఎక్స్‌లెన్స్ అవార్డ్ పొందిన ప్రొఫెసర్ పాట్రిక్ టాన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని' చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడితే రాజీనామా చేస్తారా

(మొదటి తరువాయి)



అని ప్రశ్నించారు. మంగళవారం రఘునందన్ రావు మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికలతో తమ ప్రభుత్వానికి వచ్చేది లేదు.. పోయేది లేదు అంటున్న కాంగ్రెస్ నేతలు ఎందుకు పోటీ చేస్తున్నారని నిలదీశారు. కార్ రేస్ కేసులో నిందితులను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఏసీబీ రేవంత్ ప్రభుత్వం కంట్రోల్‌లో పని చేసేదే కదా అరెస్ట్ ఎందుకు చేయించడం లేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు అంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఒక్క ఆధారమైనా చూపించాలని ఛాలెంజ్ చేశారు. పాత సీఎస్ సోమేష్ కుమార్ వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని చెప్పిన వాళ్లు.. ఆయనను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. రింగురోడ్డు టోల్ గేట్ కుంభకోణంలో రేవంత్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందని రఘునందన్ రావు ప్రశ్నించారు. అంతకుముందు సిద్దిపేట కొండా భూదేవి గార్డెన్‌లో కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలుపును ఎవరూ ఆపలేరని జోస్యం చెప్పారు. ఇద్దరు బీజేపీ అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు. మిగతా పార్లమెంట్‌లలో కంటే మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎక్కువ ఓట్లు సాధిస్తామని అన్నారు. గతంలో గెలిచిన నాయకులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ పంచన చేరారు, కానీ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని మండిపడ్డారు. ఇతర పార్టీలో నాయకులను కొన్నట్లుగా బీజేపీ పార్టీ నాయకులను కొనలేరని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఉద్ఘాటించారు. బీసీలలో ముస్లింలను రేవంత్ రెడ్డి కలిపారని ఆరోపించారు. నూటికి 55శాతం బీసీలు ఉంటే వారికి ఉన్న వాటా ప్రకారం మంత్రి పదవులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎప్పుడు కూడా బీసీని ఎందుకు సీఎం చేయలేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. కేంద్రమంత్రి పదవుల్లో బీసీలకు మోదీ పెద్దపీట వేశారని చెప్పారు. ఒక్క మైనార్టీకి కూడా కాంగ్రెస్ మంత్రి పదవి ఇవ్వలేదని అన్నారు. తనకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఇద్దరు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదని చెప్పారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ముందుగా ధామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు నిర్ణయించాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

# బండి సుధాకర్ గౌడ్ కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

(మొదటి తరువాయి)

పార్టీలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని నేడు టీపీసీసీ అధికార ప్రతినిధి స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీనే నమ్ముకున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగా పేరొందిన నేతగా రాష్ట్ర అధినాయకత్వానికి నమ్మినబంటుగా ఉన్న సుధాకర్ గౌడ్ సేవలను ఢిల్లీ పెద్దలు గుర్తించి ఆయనకు రాబోయే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తప్పకుండా అవకాశం ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మదూరి మల్లేశం, సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్, బండి మహేందర్, చిర్ర శ్రీధర్, బండి రమేష్, మదూరి రాజు(చిన్న), బరిగెల స్వామి, బండి శ్రీనివాస్, మదూరి రాజు, సమ్మెట రాజు, దంసాని ఎల్లకుమార్, కల్లెపు రాములు, సమ్మెట శ్రీను, బండి రమేష్, మేకల సుధాకర్, గుర్రపు రాము, దంసాని రాము, దంసాని బాలు, దాసరి రాజు, తుమ్మల మహేందర్, సట్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.




# మార్చి 1 నుంచే కొత్త రేషన్‌కార్డులు

(మొదటి తరువాయి)

ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్- 285, వికారాబాద్ జిల్లా- 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా- 15 వేలు, నారాయణపేట జిల్లా- 12 వేలు, వనపర్తి జిల్లా- 6 వేలు, మహబూబ్‌నగర్ జిల్లా- 13 వేలు, గద్వాల్ జిల్లా- 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా- 6 వేలు, రంగారెడ్డి జిల్లా- 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరుకాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. మరోసారి ఈ ప్రక్రియ చేపట్టి మరికొన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ప్రజాపాలన, గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. తాజాగా మీ సేవా కేంద్రాల ద్వారా కూడా అప్లికేషన్లు తీసుకుంటున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులకు నూతన కార్డులను మంజూరు చేయనున్నారు.

# 27 న పట్టభద్ర, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు

(మొదటి తరువాయి)

కాంగ్రెస్, బీఎస్పీ అభ్యర్థుల మధ్య ముక్కోణపు వార్ జరుగనుంది. బీజేపీ కాంగ్రెస్ అభ్యర్థుల తరుపున పార్టీ అగ్రనేతలు ప్రచారం చేశారు.. కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పలువురు మంత్రులు ప్రచారం చేయగా.. బీజేపీ అభ్యర్థికి మద్దతుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. బండి సంజయ్ పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రచారం చేశారు. ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశారు అధికారులు. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో 3,55,159 మంది పట్టబద్ర ఓటర్లు, 27088 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. గ్రాడ్యుయేట్ స్థానంలో 499 పోలింగ్ కేంద్రాలు, టీచర్ స్థానంలో 274 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు అధికారులు. ఈనెల 27 న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. మార్చి 3 న ఓట్ల లెక్కింపు ఉంటుంది. అయితే.. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల స్థానంలో 56 మంది పోటీలో ఉండగా..మొత్తం ఓటర్లు 3,41,313 మంది ఉండగా పురుషులు 2,18,060 మంది, మహిళలు 1,23,250 మంది, ఇతరులు ముగ్గురు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# గల్లంతైన వారి రక్షణకు చర్యలు

(మొదటి తరువాయి)

లేకపోవడంతో తిరిగి వచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రెస్క్యూ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తిరిగి తీసుకురావడానికి సర్వ శక్తులా ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో అత్యంత నిపుణులైన 10 ఏజెన్సీలు ఈ రెస్క్యూలో పనిచేస్తున్నాయి.. ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, జియాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ అన్నీ కలిసి పనిచేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.. ప్రమాదం జరిగిన వెంటనే వేగంగా స్పందించామని మంత్రి పేర్కొ?న్నారు. ఇలాంటి ప్రమాదాల్లో రెస్క్యూ ఆపరేషన్స్ చేసే అనుభవం ఉన్న వాళ్ళను కూడా ఆహ్వానిస్తున్నాం.. మేము ఇంత చేస్తుంటే.. కొందరు చిల్లర రాజకీయం చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. కాళేశ్వరంలో ఏడుగురు చనిపోతే మేము మాట్లాడలేదు.. శ్రీశైలం పవర్ ప్లాంట్ లో కూడా ఎనిమిది మంది చనిపోతే కూడా ఏనాడు మాట్లాడలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన ప్రమాదం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. దేశంలోనే గొప్ప ప్రాజెక్టు ఇది.. 45 కి.మీలలో 30 కి.మీ పూర్తి అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు మినిమం సెన్స్ లేకుండా మాట్లాడుతున్నాయి.. ప్రాజెక్ట్ పూర్తి ఐతే నల్గొండ జిల్లాలో లక్షల ఎకరాలకు నీరు అందుతుంది.. ఫ్లోరైడ్ బాధ తొలుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 10 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ పనులు నిలిపివేశారని మంత్రి ఆరోపించారు. మరోవైపు.. టన్నెల్‌లో చిక్కుకున్న వారి ప్రాణాలు కాపాడటానికి సర్వ శక్తులా కృషి చేస్తున్నాం.. ప్రమాదం జరిగిన స్థలంలో నీరు లీక్ అవుతోంది.. నీటి ఉధృతి కూడా పెరిగిందని రెస్క్యూ టీమ్స్ చెప్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

# హైదరాబాద్‌లో మోగుతున్న డేంజర్ బెల్స్

(మొదటి తరువాయి)

ఎయిర్ క్వాలిటీ ప్రమాదకర స్థాయికి చేరుకుంది. సోమవారం (ఫిబ్రవరి 24న) రోజున ఏకంగా 431 ఏక్యూఐ నమోదైంది. సోమవారం మధ్యాహ్నం 3.05 గంటల ప్రాంతంలో ఈ వ్యాల్యూ నమోదైనట్టు పేర్కొన్న టీటీపీసీబీ అధికారులు.. క్రమంగా ఈ లెవెల్స్ తగ్గుతూ వచ్చినట్టు తెలిపారు. మరోవైపు.. నగరంలో సగటున 108 ఏక్యూఐ నమోదైనట్టు అధికారులు తెలిపారు. మరోవైపు.. జూపార్క్‌లో 135, పటాన్ చెరువులో 112 తప్ప గ్రేటర్లో గాలి నాణ్యతను సూచించే 14 స్టేషన్లలో ఎక్కడా 100 ఏక్యూఐ దాటలేదని అధికారులు స్పష్టం చేశారు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్లో గాలి నాణ్యత 0 నుంచి 50లోపు నమోదైతే ఆ గాలి స్వచ్ఛంగా ఉన్నట్టని.. అదే 51 నుంచి 100 వరకు ఉంటే గాలి నాణ్యత సంతృప్తికర స్థాయిలో ఉందని తెలిపిన అధికారులు.. 101 నుంచి 200 మధ్య ఉంటే కాస్త అనారోగ్యకరమని, 200 నుంచి 300 వరకు ఉంటే పూర్ క్వాలిటీ అని, 301 నుంచి 400 వరకు ఉంటే వెరీ పూర్ క్వాలిటీ అని పేర్కొన్నారు. ఇక.. 401 నుంచి 500 వరకు ఉంటే మాత్రం అది అత్యంత ప్రమాదకర స్థాయి అని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో.. సోమవారం సనత్నగర్లో 431 ఏక్యూఐ నమోదు కావటం కాస్త ఆందోళన కలిగించే అంశంగా అధికారులు పేర్కొన్నారు. గతేడాది.. నవంబర్ 25వ తేదీన సనత్నగర్లో 298, డిసెంబర్లో 229, జనవరిలో 171 ఏక్యూఐ నమోదైంది. అయితే.. సనత్ నగర్ ఇండస్ట్రియల్ ప్రాంతం కావడంతో అక్కడ సాధారణంగానే అసాధారణ వ్యాల్యూస్ నమోదవుతుంటాయని అధికారులు తెలిపారు. అయితే.. ఎప్పుడూ లేనంతగా సోమవారం రోజున ప్రమాదకర స్థాయిలో వ్యాల్యూస్ నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది.




# విద్యార్థులు జీవన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి





**-సి.డ. బ్ల్యూ.సి. సభ్యులు కజాంపురం దామోదర్**

**వర్ధన్నపేట ప్రతినిధి,ఫిబ్రవరి 25, తరంగాలు:** విద్యార్థులు తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి విద్యతోపాటు జీవన నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని సి.డబ్ల్యూ.సి. సభ్యులు మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్, అన్నారు.మంగళవారం ఐనవోలు మండలం పున్నేల్ లోని ఏకశిల ఈ టెక్నో స్కూల్ లో విద్యార్థులకు ఏర్పాటు చేసిన 'సంస్కార వికాస శిక్షణ' కార్యక్రమంలో ముఖ్య వక్తగా కజాంపురం దామోదర్ హాజరై ప్రసంగించారు. విద్యార్థులు విద్యతోపాటు సహవిద్యకార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని, ప్రపంచ ఆరోగ్య సంస్థ పాఠశాల విద్యార్థులకు సూచించిన స్వీయ అవగాహన, సహానుభూతి, ఇతరులతో మాట్లాడేవిధానం, సృజనాత్మకత ఆలోచాన, సమయస్ఫూర్తి వంటి జీవన నైపుణ్యాలను అలవరచుకోవాలని అన్నారు. తాము ఎన్నుకున్న లక్ష్యంవైపు చేరుకుంటున్న క్రమంలో ఎదురయ్యే అవరోధాలను అధిగమిస్తూ,వక్రమార్గాలవైపు పోకుండా ఉండాలని అన్నారు. సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ అధ్యక్షులు రిటైర్ఫ్ డి.ఎస్.పి. దామెరనర్సయ్య మాట్లాడుతూ.. విద్యతోపాటు వినయాన్ని కలిగిఉండాలని, ఇంట్లో ఉన్న వయోవృద్ధులతో ప్రేమగా గౌరవంగా మాట్లాడాలని, వారి అనుభవాలనుండి ఎన్నో విషయాలను నేర్చుకోవాలని సూచించారు.సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్ మాట్లాడుతూ సమయం విలువైనది దాన్ని సెల్ఫోన్ లో వృధా చేయ కుండా ఇంట్లోని నానమ్మ, తాతయ్యలతో గడపాలని సూచించారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఎం.ఈ.ఓ. మాట్లాడుతో విద్యార్థులు విద్యలో పోటీతత్వాన్నీ అలవరచుకోవాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు అసాంఘికమైన అలవాట్లకు మొగ్గుచూపుతున్నారని, అనాలోచితంగా అలాంటివాటివైపు పోకుండా ఉన్నతమైన ఆలోచనలు చేయాలని అన్నారు. కార్యమానికి ముందుగా విద్యార్థులను ఉత్తేజపరుస్తూ వెంకటేశ్వర్లు పాటలు పాడారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి.బాబు అధ్యక్షత వహించాగా వైస్ ప్రిన్సిపల్ కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తునికాకు సేకరణపై ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25 (తరంగాలు)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి, గిరిజన, ఇతర పేదలకు యాసింగి పంట వలె ప్రతి కుటుంబానికి పది నుంచి 25 వేల వరకు ఆదాయం వచ్చే తునికాకు సేకరణ పై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వేడాలని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిన్న మహబూబాబాద్ జిల్లా ఫారెస్ట్ అధికారికి ప్రతినిధి బృందంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం చంద్రన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ లేదా జనవరి నెలలో టెండర్స్ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉండగా నేటికీ దాని ఊసే లేదని అన్నారు. ఫిబ్రవరి నెలలో విస్తృతంగా మోడం కొట్టించటం వల్ల తునికాకు ఏపుగా,నాణ్యతగా వస్తుందని అన్నారు. ఏప్రిల్ నెలలో ఆకు సేకరణకు ఇబ్బందులు లేకుండా అధికారులకు ముందస్తు ప్రాణాళిక లేదని ఆయన ఆరోపించారు. పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని 50 ఆకుల కట్టకు 5 రూపాయలు చెల్లించాలని అన్నారు. కళ్ళలలో పనిచేసే ఇతర కూలీలకు గత రేట్లపై 25 శాతం పెంపు చేయాలన్నారు. ఆకు సేకరణ సందర్భంలో ప్రాణాలు కోల్పోయిన కూలీలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా గాయపడ్డ వారికి 2 లక్షల నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా తునికాకు కల్లాల వద్ద నీడ నీరు వైద్య సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. బకాయిగా ఉన్న బోనస్ ను కూలీలకు వెంటనే చెల్లించి అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, బిల్లకంటే సూర్యం, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మగాని సత్యం, అఖిలభారత ఐక్య రైతు సంఘం( ఏ ఐ యు కె ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల యాకయ్య,( ఏఐపీకేఎస్) రైతు సంఘం జిల్లా నాయకులు కంగాల పాపయ్య, ముద్రబోయిన కొమ్మాలు లతోపాటు మాజీ సర్పంచ్ జక్క లక్ష్మయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు. స్పందించిన జిల్లా ఫారెస్ట్ అధికారి ఈ టెండర్ ప్రక్రియ కొనసాగుతుందని, పై డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు..

# పూల రవీందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కాసోజు బ్రహ్మాచారి**



**పాలకుర్తి,25 ఫిబ్రవరి, తరంగాలు** ఈనెల 27న జరగబోయే వరంగల్- నల్గొండ- ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి, బీసీ బిడ్డ పూల రవీందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ కాసోజు బ్రహ్మాచారి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో పర్యటించి ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులను కలసి ప్రశించే గొంతుక పూల రవీందర్ కి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ అభ్యర్థులను గెలిపించి చరిత్ర సృష్టించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీం సభ్యులు ఎల్ విజయ్,రాజు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూల రవీందర్ కే పీ ఆర్టీయు తెలంగాణ సంపూర్ణ మద్దతు

**వరంగల్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపెల్లి రాజు గౌడ్**



**వరంగల్ ప్రతినిధి ,25ఫిబ్రవరి, తరంగాలు :** నల్లగొండ,వరంగల్,ఖమ్మం ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో ఎస్సీ, ఎస్టీ,బీసీలు బలపరిచిన జాక్టో ఉమ్మడి అభ్యర్థి పూల రవీందర్ కే సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు పిఆర్టియు తెలంగాణ వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తాళ్లపెల్లి రాజు గౌడ్,అర్షం సురేష్ తెలిపారు.మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షుడు తాళ్లపెల్లి రాజు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర శాఖ నిర్ణయం మేరకు బడుగు బలహీనవర్గాల ప్రతినిధిగా ఉపాధ్యాయ సమస్యలపై అవగాహన కలిగి,పోరాటం చేయడంలో అనుభవం ఉన్న బహుజన బిడ్డ పూల రవీందర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు.బలహీన వర్గాల ప్రతినిదిని చట్టసభకు పంపడం వల్ల భవిష్యత్ తరాలకు నాంది పలికిన వారవుతారని అన్నారు.అలాగే 317 జీవో బాధితులకు న్యాయం చేయడం,పెండింగ్ డిఏలు ఇప్పించడం,మంచి పిఆర్సిని ఇప్పించడంలో అనుభవం ఉన్న పూల రవీందర్ గెలిస్తేనే సాధ్యమవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బుర్ర మురళి,ప్రభాకర్,దేశ్య,సారంగం,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ టీచర్ నెల్లుట్ల స్వాధ్వీమణి పదవీ విరమణ సంబరాలు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25 (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం, గంధంపెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు నెల్లుట్ల స్వాధ్వీమణి పదవీ విరమణ అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల స్టాఫ్.గత 34 సంవత్సరాలుగా బయ్యారం మండలంలో ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ బోధించి చాలా మంది విద్యార్థుల మన్ననలు పొందిన ఉపాధ్యాయురాలు. స్వాధ్వీమణి, ఆర్ వి ప్రసాద్ రావు లకు పాఠశాలలో తోటి ఉపాధ్యాయులు, బంధువులు, విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విశ్రాంతి ఉపాధ్యాయులు, జర్నలిస్టులు మాటేటి వేణు, మురళీ కృష్ణ, టి యు డబ్ల్యూ జే ( ఐ జే యు) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు ఉమ్మగాని మధు, తదితరులు పాల్గొన్నారు.

## మా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అవతార్ మెహర్ బాబా 131వ జయంతి వేడుకలు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25 (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మా అసోసియేషన్ కార్యాలయం ఆర్కే నిలయంలో అవతార్ మెహర్ బాబా 131వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెహర్ బాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మా అసోసియేషన్ అధ్యక్షుడు లయన్ బొద్దుపల్లి ఉపేంద్రం మాట్లాడుతూ మానవాళి హితం కోసం ఎన్నో కష్టాలు అనుభవించారు కుష్ఠ రోగులకు స్వయంగా సపర్యలు చేస్తూ వారి కోసం హాస్పిటల్ లను ఏర్పాటు చేశారు. దళిత విద్యార్థుల కోసం ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేశారు.1927 సంవత్సరం నుంచి మెహర్ బాబా చేస్తున్న సేవలు తెలుసుకొని మేము మా కుటుంబం 1986 సంవత్సరం నుంచి మెహర్ బాబా గురించి తెలుసుకొని మా కుటుంబం అంతా ఆరాదించడం జరుగుతుందని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బొద్దుపల్లి రజిత ఉపేంద్రం, బొద్దుపెల్లి ధీరజ్ సుహస్, బొద్దుపెల్లి మెహర్ సుహస్ తో పాటు తథితరులు పాల్గొన్నారు. లయన్ బొద్దుపల్లి ఉపేంద్రం. మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు.
మా అసోసియేషన్. రి:నెంబర్:6435/1996. జాతీయ మాజీ సీనియర్ ఖోఖో అథ్లెటిక్ క్రీడాకారుడు. జై పూలే... జై సావిత్రి... జై భీమ్.

## జిమ్ సెంటర్ ను ప్రారంభించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 25,(తరంగాలు):**
మండల కేంద్రంలో సాగరాజ్ నూతనంగా ఏర్పాటుచేసిన మస్కలే పవర్ జిమ్ సెంటర్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, వారితో పాటుగా స్థానిక ఎస్సై రామ్ చరణ్. ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు, యూత్ సభ్యులు, బంధువులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25 (తరంగాలు)**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నెల్లికుదురు, తొర్రూరు ఇమేజింగ్ స్కానింగ్, అమ్మ మల్టీస్పెషాలిటీ తొర్రూరు స్కానింగ్ సెంటర్లను మంగళవారం మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలందరినీ 12 వారాలలో నమోదు చేయాలని, మొదటి రెండు చెకప్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిచే, మూడు నాలుగు చెకప్లో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో స్త్రీ వైద్య నిపుణులచే పరీక్షలు చేయించాలని, రక్తహీనత ఉన్న వారిని గుర్తించి ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడే లాగా చూడాలని అన్నారు.స్కానింగ్ సెంటర్ తనిఖీలో భాగంగా మాట్లాడుతూ, లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, స్కానింగ్ సెంటర్లో ధరల పట్టిక తెలుగులో బోర్డు రాయించాలని, స్కానింగ్ చేసే ప్రతి గర్భిణీ స్త్రీ యొక్క వివరాలను ఇంటి పేరుతో యుక్తంగా రాయాలని, మొదటి కాన్పు, రెండవ కాన్పు, ఆడ, మగ మరియు వయస్సు, ఎఫ్ ఫామ్ లో రాయాలని, ఎఫ్ ఫామ్ లు ప్రతినెల 5వ తేదీ లోపు జిల్లా కార్యాలయంలో సమర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్య బోధకులు కె.వి.రాజు, ఎల్ డి కంప్యూటర్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల దాడుల కమిటీ పునరుద్ధరణకి సహకరిస్తా

**-కలెక్టర్ దివాకర**

**-టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద బీమా పత్రాలు అందజేత..**



**ములుగు ప్రతినిధి , ఫిబ్రవరి 25, తరంగాలు**
జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన కమిటీని త్వరలో పునరుద్ధరిస్తానని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగొని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అంద చేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను ములుగు జిల్లా సభ్యులకు కలెక్టర్ అందచేశారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ నీ కలిసి జర్నలిస్టుల దాడుల కమిటీనీ పునరుద్ధరించాలని వినతి పత్రాన్ని అందజేసారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం పట్ల తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ నాయకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు గల సమస్యలను మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ నీ కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్,గౌరవ అధ్యక్షులు పడమటింటి నగేష్,ఉపాధ్యక్షుడు నగపురి హరినాథ్ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు,ఈసీ మెంబర్ అనిల్ కుమార్, సంపంగి సాంబరాజు, గంద్రత్ విజయకుమార్,పెండెం భిక్షపతి,చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.






## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో సర్వం సిద్ధం



**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25 (తరంగాలు)**
మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది తో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సి ఎన్నికలు, ప్రభుత్వ, ఎన్నికల సంఘం ఆదేశాలు, సూచనల మేరకు పక్కాగా అమలు చేస్తూ ఎన్నికల నిర్వహణకు సిద్ధం అయినట్లు ఆయన తెలిపారు,జిల్లాలో మొత్తం (16) పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, (1112) మంది మేల్, (551) మంది ఫిమేల్, మొత్తం (1663) మంది ఓటర్లు జిల్లాలో ఉన్నారని తెలిపారు,ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల కేంద్రాలలో సీసీ కెమెరాలు, త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రేపు అనగా (26) రోజు ఫాతిమా హై స్కూల్ లో ఎన్నికల మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందని, రవాణా, భద్రత, వైద్య, తదితర సౌకర్యాలు, కల్పించి ఎన్నికలు నిర్వహణకు జిల్లా సిద్ధంగా ఉన్నామన్నారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, ఎన్నికల నోడల్ అధికారులు డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ మధుమోహన్ రాజు, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డి ఏ ఓ విజయనిర్మల, డిహెచ్ఓ మరియాన్న, డి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, డిడి గ్రౌండు వాటర్ సురేష్, సిపిఓ సుబ్బారావు, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఎన్నికల సూపర్డెంట్ మదన్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు .




# తెలంగాణ పరువు తీసిన లిక్కర్ రాణి ఎమ్మెల్సీ కవిత

**-అవినీతి పై సమరం మోగించిన కేజ్రీవాల్ ఓటమికి కారణం కవితే...**
**-మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25 (తరంగాలు)**

మహబూబాబాద్ పర్యటనలో ఎమ్మెల్సీ కవిత రైతులపై కపట ప్రేమ చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు అని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అన్నారు.పది ఏళ్లు అధికారంలో ఉన్నపుడు మిర్చి రైతులు గుర్తుకు రాలేదు,ఖమ్మం జిల్లాలో మిర్చి రైతులకు సంకెళ్ళు వేసి జైలు కు పంపిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది అని ధ్వజమెత్తారు.పది ఏళ్ళలో మిర్చి కి 25,000 వేల మద్దతు ధర ఎందుకు కల్పించలేక పోయారు...?ఈరోజు వచ్చి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మీద వ్యక్తిగత కక్ష సాధింపు సరైనది కాదు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కేసీఆర్ కుటుంబం ఆరోపణలు చేస్తున్నది. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు అని తెలిపారు.వరదలు వచ్చినప్పుడు బిఆర్ఎస్ నాయకులు తిరిగినం అని చెప్తున్నారు సిగ్గు చేటు.ప్రతి నష్టపోయిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉన్నది,ప్రతి కుటుంబానికి ఎవరైతే నష్టపోయిల్లో అందరికీ కూడ నష్టపరిహారం ఇచ్చింది.ఆ రోజు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక్కరూ కూడా కనిపించలేదు.అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా ఉన్న కవిత లిక్కర్ స్కామ్ లో తెలంగాణ పరువును బజారున పడేసిన ఎమ్మెల్సీ కవిత ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై వ్యాఖ్యలు చేయడం సరైనది కాదు.కేవలం అవినీతిపై పోరాటం చేసిన క్రేజీవాల్ తో సన్నిహితంగా ఉండి అయేనే రాజకీయాన్నె మనుగడకు ప్రశనర్ధకం గా మారింది. ఈరోజు డిపాజిట్ కూడా గల్లంతు అయ్యింది డిల్లీలో అంటే కేవలం కవిత చేపట్టే.క్రేజీవాల్ అవినీతి మీద పోరాటం చేసిండు ఆయనని కూడా లిక్కర్ స్కాంకు అనువయించి ఆరోపణలు ఎదుర్కోవడానికి కారణం కూడా కవితే,అలాంటి మచ్చలేని నాయకుడ్ని కనుమరుగు చేసిన ఘనత కవితకే దక్కుతుంది.తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింది తల్లి శ్రీమతి సోనియా గాంధీ ,కాంగ్రెస్ పార్టీ,మేము ఎంపీలు అందరం కలిసి పోరాటం చేసిన తెలంగాణలో నువ్వు,మీ నాయన కెసిఆర్, మీ అన్న కేటీఆర్, మీ బావ హరీష్ రావు పదవులు అనుభవించారంటే అది కాంగ్రెస్ పార్టీ భిక్షే అని మర్చిపోవద్దు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను పెట్టకపోవడం చూస్తే బిఆర్ఎస్, పార్టీ బిజెపి పార్టీ ఒక్కటే అని అర్థమవుతున్నది.పార్లమెంట్ ఎన్నికల్లో సైతం పరోక్షంగా బిజెపికి కూడా బిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిన సంగతి తెలంగాణ ప్రజానీకానికి తెలుసు.మరోసారి కూడా రుజువు అయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను పెట్టకపోవడం పరోక్షంగా బిజెపికి మద్దతిస్తున్నట్లు కూడా స్పష్టమవుతున్నది. తెలంగాణలో బిజెపి పార్టీకి బీఆర్ఎస్ పార్టీకి స్థానం లేదు ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అంతా అవినీతే జరిగింది,లక్షల కోట్లు కుంభకోణం చేసి దోచుకున్న సంగతి ప్రజలకు తెలుసు ఖబర్దార్ కవిత ఇలాంటి మాటలు మాట్లాడితే సరైనది కాదు అని ఎంపీ బలరాం నాయక్ తీవ్రంగా మండిపడ్డారు.



# బాలమేళా విజేత బొమ్మనపల్లి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 25(తరంగాలు):**

బొమ్మనపల్లి జిల్లా పరిషత్
హై స్కూల్ కాంప్లెక్స్ స్థాయి లో మంగళవారం జరిగిన బాలమేళాలో 13 పాఠశాలలు పాల్గొన్నాయి. కాంప్లెక్స్ స్థాయిలో మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బొమ్మనపల్లికి ప్రథమ స్థానం లభించింది. బొమ్మనపల్లి హైస్కూల్లో జరిగిన ముగింపు కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, కార్యదర్శి రమేష్ బాబు చేతుల మీదుగా పాఠశాల హెచ్ఎం జ్యోతిరాణి, అసిస్టెంట్ పద్మ, ఐఆర్పి టీచర్ నీరజ షారోన్ లు ఈ బహుమతిని స్వీకరించారు. అదేవిధంగా కాంప్లెక్స్ స్థాయిలో ద్వితీయ చింతలంక తృతీయ గోప్యాతండాలకు బహుమతులతో పాటు తరగతుల వారీగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ఎంపీపీ ఎస్ మంగ్యా తండా హెచ్ఎం వీరన్న, 13 పాఠశాలల హెడ్మాస్టర్లు, టీచర్లు, హైస్కూల్ టీచర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ తరఫున సర్టిఫికెట్లను టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను మెమంటో లను అందజేశారు.ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని అతిధులను శాలువాలతో సత్కరించారు.



# పార్కింగ్ స్థలాలను పరిశీలించిన ఎస్సై



**గణపురం ఫిబ్రవరి 25 తరంగాలు:**

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళులో మహాశివరాత్రి పర్వదిన శివపార్వతుల కళ్యాణం సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలలో పార్కింగ్ స్థలాలను ఎస్సై రేఖ అశోక్ పరిశీలించారు. శివ పార్వతుల కళ్యాణాన్ని వీక్షించేందుకు వస్తున్న భక్తులు చెల్పూర్ నుండి ధర్మారావుపేట మీదుగా వచ్చే వాహనాలు ఐకెపి సెంటర్ లో ద్విచక్ర వాహనాలు కార్లు పార్కింగ్ చేయాలని తెలిపారు. అదేవిధంగా గాంధీనగర్ వెలుతుర్లపల్లి మీదుగా వచ్చే భక్తులు సినిమా థియేటర్, వెంచర్ సమీపంలో వాహనాలను పార్కింగ్ చేయాలని ఎస్సైతెలిపారు. ప్రతి ఒక్కరు వాహనాలను పార్కింగ్ స్థలాలలో మాత్రమే నీలపాలని,ఇష్టారాజ్యంగా వాహనాలను నిలిపితే జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.

# హామీల అమలు ఇదేనా..?

**-ఉద్యోగ ఉపాధ్యాయులకు కోట్లలో బకాయి**
**-పెన్షనర్ల పట్ల నిర్లక్ష్యం సహించరానిది**
**-బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 25(తరంగాలు):**

ఉపాధ్యాయ ఉద్యోగుల యువత పెన్షనర్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అనుసరిస్తుందని లక్ష్మీదేవిపల్లి మండల బిజెపి అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ విమర్శించారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం కారుకొండ, సీతారాంపురం, రేగళ్ల, లక్ష్మీదేవిపల్లి తదితర ఏరియాలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్, ఉద్యోగులకు రిటైర్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 14 ఏళ్ల పాలనలో ఏ వర్గ ప్రజలు కూడా సంతృప్తిగా లేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఉద్దేశాపూర్వకంగానే నీరుగారుస్తున్నారే తప్ప ప్రజలకు న్యాయం చేసే దిశగా వ్యవహరించట్లేదని ఘాటుగా విమర్శించారు. పెండింగ్ డిఏలు జిపిఎఫ్ బకాయిలు మెడికల్ బిల్లులు తదితర బిల్లులు ఉద్యోగస్తులకు రొటీన్ గా వస్తున్న విషయమే కానీ వాటిని కూడా చెల్లించకపోవడం వల్ల ఉద్యోగస్తులకు ఉపాధ్యాయులకు కోట్లలో ప్రభుత్వం బాకీ పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు రాజేష్ రాము నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కూరెళ్ళ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

**పాఠశాల హేచ్ఛ్ఎం కట్ట రమేష్ సారధ్యంలో ఘనంగా**
**ఒక్కరోజే అధికారులు అనాధికారులుగా విద్యార్థులు**




**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 25(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజు ఘనంగా స్వపరిపాలన దినోత్సం నిర్వహించుకోనైనది. ఇందులో మండల విద్యాధికారిగా నార్కట్ పల్లి ఉపెందర్, ప్రధానోపాధ్యాయులుగా నార్కట్ పల్లి జాస్మిత, మరియు ఉపాధ్యాయులుగా నందిత , ఆధ్య , హర్షిని ,ఉదయశ్రీ ,రిషిత , మహెూన్నత్ ,అభిలాష్ ,తరీష్ ,ఉపెందర్,శివప్రసాద్ , వీరు ఒక్క రోజు వివిధ హెూదాలలో పనిచేసారు. ఇట్టి కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్ సారధ్యంలో, ఉపాద్యాయులు మౌనిక ,ఆనంద్ ల అండదండలతో ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించుకున్న కూరెళ్ళ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీగా ఎన్నికైన కందడి దశరథ రెడ్డికి సన్మానం

**సన్మానించిన దొంతరబోయిన భాస్కర్ ముదిరాజ్, చెరుకు శ్రీనివాస్ గౌడ్,పోతగానీ మల్లేశం గౌడ్**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 25(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జీ ఎఫ్)సెక్రెటరీగా ఎన్నికైన యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ కందడి దశరత రెడ్డిని ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి మాజీ అధ్యక్షులు దొంతరబోయిన భాస్కర్,చెరుకు శ్రీనివాస్ గౌడ్,మరియు శివాజీ యువజన మండలి మాజీ అధ్యక్షుడు ఆత్మకూరు(ఎం)పట్టణ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

## అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న వీరారెడ్డి పల్లి రైతు

**మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 25(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని మంద రామ్ చంద్రయ్య అనే రైతు అప్పుల బాధతో పురుగుల మందు తాగి 10 లక్షల అప్పు అయ్యింది అని ఆత్మహత్య చేసుకున్నాడు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అప్పటి నుండి రైతులకు రైతు బంధు రాక వ్యవసాయం చేసుకొని బతుకడం అంటే బావి దగ్గర నాణ్యమైన కరెంట్ రాక బోరు మోటార్లు కాలిపోతున్నాయి. ఇవ్వన్నీ బరించలేక రామ్ చంద్రయ్య అనే రైతు హత్మ హత్య చేసుకున్నాడు.వారిని ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కుటుంబానికి సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బిజెపి నేతలకు లేదు




**-అభివృద్ధి చేస్తున్న రేవంత్ సర్కార్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటు**
**-ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్షణ్ కుమార్**
**-ఉపాధి చూపని వారు ఉద్యోగాలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు**
**-టి. పిసిసి అధికార ప్రతినిధి ధర్మపురి ఎన్నికల ఇంచార్జి బండి సుధాకర్ గౌడ్ విమర్శ**

**ఫిబ్రవరి 25 (తరంగాలు)** ధర్మారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉండి తెలంగాణలో చేసిన అభివృద్ధి ఏమిటో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చెప్పాలని, దేవుడిని పేరు చెప్పి ఓట్లు అడిగే పార్టీ మాది కాదని,చేసిన పనిని చెప్పుకొని ఓట్లు అడిగే పార్టీ మాదని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం యువతను ఆదుకుంటాం 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పి అధికారంలో కొనసాగడం జరుగుతుందని, ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఒక్క నిరుద్యోగికి ఉద్యోగం ఇవ్వలేదని,నీళ్లు,నిధులు నియామకాలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకుంటే అప్పుడు అధికారంలోకి వచ్చిన బి.ఆర్ ఎస్ పార్టీ నిరుగ్యోగుల గురించి కనీసం పట్టించుకోలేదని విమర్శించారు. ధర్మపురి ఇంచార్జి టి. పిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వం చెయ్యలేని విధంగా రాష్ట్రం లో అధికారంలోకి వచ్చిన 14 నెలల లోపల 56 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని, రైతు బంధు కోసం 7500కోట్లు రుణమాఫీ కోసం23 లక్షల కోట్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 5 వేల కోట్లు రైతు భీమా దఫల వారిగా చెల్లించిన ఘనత రేవంత్ సర్కార్ కె చెందినది అన్ని కొనియాడారు. యువత కు 56 వేల ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ను కూడా విడుదల చేసి యువతకు అండగా ఉండటం జరుగుతుందని,పట్టభద్రులైన ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఆలోచించి నరేందర్ రెడ్డి సీరియల్ నెంబర్ 2 పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బావుల మోటర్ల కేబుల్ చోరీ



**- రైతు యాస వెంకట్ రెడ్డి తన బావి మోటార్ కేబుల్ చోరికి గురై నట్లు చూపిస్తున్నారు**



**-రైతు యాస లింగారెడ్డి తన బావి మోటారు కేబుల్ చోరీ అయినట్లు చూపిస్తున్నారు.**

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 25(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం సబ్ స్టేషన్ సమీపంలో యాస వెంకట్ రెడ్డి మరియు అతని సోదుడు యాస లింగారెడ్డిల వ్యవసాయ పొలంలొ ఉపయోగంలో ఉన్న బావి మోటారు కరెంట్ కేబుల్ ( ఇద్దరి అన్నదమ్ములది కలిపి సుమారు 20o40 మీ.ల వైరు) ను రాత్రి సమయంలో దొంగలు ఎత్తికెళ్లినట్లు గుర్తించిన బాధిత రైతులు యాస వెంకట్ రెడ్డి మరియు యాస లింగా రెడ్డిలు. వ్యవసాయం మీద ఆధారపడి బతుకుతున్న తమకు ఒక వైపు నీళ్లు అందక పంటలు ఎండిపోతుంటే మరొక వైపు దొంగలు బావుల దగ్గర మోటర్ల కేబుల్ వైరులు దొంగిలించడం ఆందోళనగా ఉందని దయచేసి పోలీసులు దొంగలను పట్టుకొని శిక్షించాలని కోరుతున్న రైతు సోదరులు.

## స్థానిక ఎన్నికల్లో పల్లెర్ల గడ్డమీద గులాబీ జెండా ఎగురవేస్తాం



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 25(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో బి ఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి వారి నివాస గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ ,సర్పంచ్ , వార్డు సభ్యుల ఎన్నికల్లో ఎంపీటీసీ స్థానాన్ని , సర్పంచ్ స్థానాన్ని , అన్ని వార్డుల స్థానాలను మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి , మాజీ శాసన సభ్యులు బూడిద భిక్షమయ్య గౌడ్ ల ఆశీర్వాదంతో బి ఆర్ ఎస్ మండల , గ్రామ నాయకుల , కార్యకర్తల సహకారంతో ప్రజల్లోకి వెళ్లి మాయ మాటలతో , అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ నిజ స్వరూపాన్ని ప్రజలకి వివరించి ప్రజా మద్దతుతో ప్రజా క్షేత్రంలో గెలిచి పల్లెర్ల గడ్డమీద గులాబీ జెండా ఎగురవేస్తామని అన్నారు . అరచేతిలో వైకుంఠం చూపిస్తున్న కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మళ్ళీ ఇంకోసారి మోసపోవొద్దు అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు . సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేసిన ఏకైక నేత కేసీఆర్ మాత్రమే అని గుర్తు చేశారు . ఏమి చేసింది లేదు. ఏమి ఇచ్చింది లేదు. అంత మేమే చేస్తున్నాం అని ఉత్త మాటలు ఉద్దేర మాటలు చెప్తున్న కాంగ్రెస్ నాయకులకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని గ్రామ ప్రజలను కోరారు .





వర్ధన్నపేట నియోజకవర్గ
ప్రజలందరికీ
మహా శివరాత్రి
శుభాకాంక్షలు
కౌడగాని రాజేష్ ఖన్నా
PACS చైర్మన్, వర్ధన్నపేట, వరంగల్ జిల్లా





# స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యషిల్ గౌడ్**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 25(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, జె వై జి ఫౌండేషన్ చైర్మన్ జడల యశిల్ గౌడ్ స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫల మైందని, అమలు చేసిన హామీలను కూడా అసంపూర్తిగా మిగిలిపోయినాయని విమర్శించారు. కేవలం 12నెలల్లోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరోపించారు. సంవత్సరం కాలంగా గ్రామాలలో ప్రజాప్రతినిధులు లేక గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి వచ్చే నిధులు రాక పారిశుద్ధ్య నిర్వహణకు గ్రామపంచాయతీ సిబ్బంది జీతభత్యాలకు సమయానికి రాక కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని యశిల్ గౌడ్ చెప్పారు. తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కోరారు.

# ఎన్నికల ముందు (ఎల్ ఆర్ ఎస్) ఫ్రీగా ఇస్తామని కాంగ్రెస్ మాట తప్పి ప్రజలను మోసం చేస్తుంది

**-బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 25(తరంగాలు):** ఎన్నికలకు ముందు ఫ్రీగా ఎల్ఆర్ఎస్ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే మాటతప్పి, తెలంగాణ ప్రజలను మోసం చేశారని డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పై రేవంత్ రెడ్డి అప్పుడో మాట ఇప్పుడో మాట మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచితంగా (ఎల్ఆర్ఎస్) చేస్తామని ప్రకటించి, ఇప్పుడు ప్రజలను మోసం చేసి మార్చి 31వ తేదీలోపు కడితే 25 శాతం రాయితీ ఇస్తాననడం మాట తప్పటమే అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆనాటి ప్రభుత్వాన్ని ఎల్ఆర్ఎస్ అనేక రకాలుగా విమర్శించిన నేటి మంత్రులు కేసులుకోడా వేశారని,మరి నేడు ఇచ్చిన మాట తప్పి అధికారంలోకి రాగానే ఒక మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. రోజు కూలీ చేసే ప్రజలు, మధ్యతరగతి వాళ్ళు రూపాయి రూపాయి కూడబెట్టి కొన్న స్థలాలపై ప్రభుత్వాలు



ఆదాయాలు సమకూర్చుకోవడం సిగ్గుచేటు అని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని చెప్పుకుంటూ ఇలాంటి నిర్ణయాల వలన సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని, లేని పక్షలో ప్రజల చేతిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని అన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా (ఎల్ఆర్ఎస్) చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.


# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బూడిద బిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 25(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామం రేగులకుంటలో ఇటీవల మరణించిన ఆత్మీయుడు పంజాల పరంధామ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, మండల నాయకులు బీసు చందర్ గౌడ్,యాస ఇంద్రారెడ్డి,కోల సత్తయ్య గౌడ్,కోరే బిక్షపతి, గనగాని మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మండల పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరించిన ఎంపిడిఓ రాములు నాయక్**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 25(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ (టిపిఎస్ఎఫ్) డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపీడీవో జరుపుల రాములు నాయక్ , ఎంపీఓ ఎల్మినేటీ లోకేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

# మిర్చి రైతును ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**- క్వింటా మిర్చికి 25000 చెల్లించాలి**
**- రైతును పట్టించుకోవడంలో జిల్లా మంత్రులు విఫలం**
**-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపాటు**

**నర్సంపేట ఫిబ్రవరి 25 తరంగాలు:** ఆరుగాలం కష్టపడి లక్షల పెట్టుబడి పెట్టి నాణ్యమైన మిర్చి పండించిన రైతుకు చివరకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మిగిలింది అప్పులేనని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వరంగల్ గ్రేన్ మార్కెట్ ఎనుమామలలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు సహచర జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులతో కలిసి మిర్చి రైతుల బాధలు, కష్టాలను పలుకుతున్న ధరలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎర్ర బంగారం పండించిన రైతు ధరలు లేక పెట్టిన పెట్టుబడి రాక వారి మొఖాలు తెల్లగా మారాయని దీనికి కారణం దేశంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణమని మండిపడ్డారు. గత బి.ఆర్.ఎస్ పదేళ్ల పాలనలో ఏనాడు ఇలాంటి ధరలను చూడలేదని మార్కెట్ వ్యవస్థ పై కాంగ్రెస్ ప్రభుత్వానికి అవగాహన లేదని రైతులపై పట్టింపు లేదని కనీసం జిల్లా మంత్రులు ఇప్పటివరకు మార్కెట్ వ్యవస్థపై సమీక్ష సమావేశం కూడా నిర్వహించకపోవడం





దారుణమన్నారు. జిల్లా రైతులపై ప్రేమ లేకున్నా కమిషన్లు పంచుకోవడంలో మాత్రం మంత్రులు ఎమ్మెల్యేలు ముందుండడం బాధాకరం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మిర్చికి కనీసం 15 వేల ధర కంటే ఎక్కువే ఉంటుందని ఆరోజు ఎన్నికల హయాంలో మాయ మాటలు చెప్పి నేడు మిర్చి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలువు దోపిడి చేస్తుందని విమర్శించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు నష్టపోతే పార్టీలకతీతంగా దేశంలో ఎక్కడ లేని విధంగా నష్టపరిహారం చెల్లించి అన్నదాతలను ఆదుకున్నామని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిర్చికి 30 వేల నుండి లక్ష రూపాయల వరకు ధర పలికిందని అలాంటి ధరలు మళ్ళీ వస్తాయని ఆశపడ్డ రైతు సరుకును కోల్డ్ స్టోరేజీ ల్లోనే నిలువ ఉంచారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వ తెలివి తక్కువ తనంతోనే మిర్చిని ఎగుమతి చేయకుండా రైతును నట్టేట ముంచిందని మండిపడ్డారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నకిలీ విత్తనాలు, కరెంటు కోతలు, ఎరువుల వెతలు, మద్దతు ధర లేకపోవడం వంటి అన్ని రకాలుగా రైతును నట్టేట ముంచిందని దుయ్యబట్టారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో సీజన్ ప్రారంభం అయ్యే ముందు రైతు బంధు అందించి రైతును ఆదుకున్నాడని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కితే రైతుబంధు ఎకరాకు 15000 ఇస్తామని రైతులను నమ్మబలకించి గద్దెనెక్కాక రైతుబంధుకు రామ్ రామ్ చెప్పాడని రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానని మాయ మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి కుంటి సాకులు చెప్పి కనీసం పావలా వంతు కూడా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. తెలంగాణ రైతును కంటికి రెప్పలా కాపాడుకున్న కేసీఆర్ ను ఎందుకు పోగొట్టుకున్నామా అని రాష్ట్ర రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి ప్రతి క్వింటా మిర్చికి కనీస మద్దతు ధర 25 వేలు చెల్లించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో భవిష్యత్తులో రైతుల పక్షాన పోరాటాలు తప్పవని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పెద్ది సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గంలోని ఆయా మండల పార్టీ భాద్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ కి ఎంపికైన మానుకోట ఆడబిడ్డలు బానోతు వనిత మరియు మంజుల

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 25 (తరంగాలు)** ఆదివారం రోజున సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ లో మాస్టర్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ లో భాగంగా 35 సంవత్సరాల పైబడిన మహిళలకు మరియు పురుషులకు నిర్వహించిన పోటీ లలో మహబూబాబాద్ జిల్లా నుండి పాల్గొన్న బానోతు వనిత 400 మీటర్ల పరుగు పంధంలో మొదటి స్థానము, మరియు లాంగ్ జంప్ లో తృతీయ స్థానము సాధించారు. అదేవిధంగా మహబూబాబాద్ స్పోర్ట్స్ సెక్రటరీ అయిన మంజుల షాట్ పుట్ లో రెండవ



స్థానము, డిస్కస్త్రోలో మూడవ స్థానము సాధించారు. వీరు ఇరువురు త్వరలో జరిగే జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం కు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరికి రాష్ట్ర కార్యదర్శి రామారావు బహుమతి ప్రధానోత్సవం చేసి అభినందించారు. మహిళలు ఏ వయసు వారైన కష్టపడితే ఫలితం తప్పకుండా ఉంటుందని వీరిని చూసిన తర్వాత కలుగుతుంది. వీరిలో బానోత్ వనిత సైన్యంలో సేవలందించి పదవి విరమణ చేసినారు. అయినా కూడా దేశం మీద మక్కువతో ఇలాంటి క్రీడలలో పాల్గొని తన సత్తా చాటుతున్నారు ఈ సందర్భంగా వనితను మరియు మంజులను పలువురు అభినందించారు.

## విజయ్ కుమార్ ఇంట్లో రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బూడిద బిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 25(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బుచ్చిరాములు కుమారుడు విజయ్ కుమార్ ఇంట్లో రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్. వీరివెంటా బీసు చందర్ గౌడ్, యాస ఇంద్రారెడ్డి,కోరే బిక్షపతి , మల్లేష్,దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## దూడల మల్లన్న గుడికి డీజే బాక్స్ అందజేసిన అన్నెపు అశోక్ దంపతులు



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 25,(తరంగాలు):** మండలం లోని తమ్మడపల్లి జి గ్రామంలో ఉన్న శ్రీ దూడల మల్లన్న గుడికి ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అన్నెపు అశోక్-పద్మ దంపతులురూ,16,900 విలువ గల డీజే బాక్స్, అంప్లేయర్, మౌత్ లను బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గద్ద కొమురయ్య, డా.కూరపాటి రాజేందర్, రంగు సారయ్య, బుర్ర వంశీ ఉన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా పండ్ల పంపిణీ



**కేసముద్రం, ఫిబ్రవరి 25, (తరంగాలు)** కేసముద్రం మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల అర్పణపల్లి లో ఊర్లుగొండ చంద్రశేఖర్ తన కుమారుడు విద్యేష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలను పాఠశాల లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు మరియు అంగన్వాడీ పిల్లలకు అరటిపండ్లు,చిక్కీలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. రమాదేవి, ఉపాధ్యాయులు ఎన్. నర్సింహారాజు, బి.శ్రీను, బి.సురేష్ కుమార్ మరియు విద్యార్థుల తల్లిండ్రులు మోడెం రాజు తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతుల ఆత్మహత్యలు బిఆర్ఎస్ హయాంలోనే





**-వేం నరేందర్ రెడ్డిని విమర్శించే అర్హత కవితకు లేదు**

**-మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి**

**కేసముద్రం, ఫిబ్రవరి 25, (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లాలో 25 మంది మిర్చి రైతులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు ఎటు వెళ్లావు అని కల్వకుంట్ల కవితను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి దుయ్యబట్టారు.కేసముద్రం మండలం కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడిన మాటలను ఖండిస్తూ మంగళవారం కేసముద్రం మార్కెట్ యార్డ్ నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో తీహార్ జైలు పోయి తెలంగాణ పరువును బజారు పాలు చేసిన నువ్వు మా వేం నరేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదు కల్వకుంట్ల కవిత అని విమర్శించారు.మహబూబాబాద్ జిల్లాకి చెందిన 25 మంది మిర్చి రైతులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు ఎక్కడ పోయినవ్,మిర్చి పంట ధర కేంద్ర ప్రభుత్వం పరిధి,ఆత్మ విమర్శన చేసుకోవాలి అని హితువు పలికారు.బిఆర్ఎస్ పార్టీ బిజెపితో ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ మీరు మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదు అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాకే మహబూబాబాద్ నియోజవర్గం అభివృద్ధి పదం వైపు నడుస్తుందని,గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసముద్రం మండలానికి చేసింది ఏమీ లేదు అని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున అభివృధి ఓర్వలేక స్థానిక నాయకులు కవితని తీసుకొచ్చి ప్రజల మీద కపట ప్రేమ చూపెడుతుందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో మీ తండ్రి ఎంత మంది రైతుల ప్రాణులు పొట్టనపెట్టుకునారో ఆత్మవిమర్శన చేసుకోవాలి అని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దశ్రు నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి మాజీ పీఏసిస్ చైర్మన్ బండారు వెంకన్న,బండారు దయాకర్, వేముల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరక్టర్స్ వసంత రావు,ఓలం రమేష్,ఎండీ అయిబ్ ఖాన్,చింతకుంట్ల యాదగిరి,దామరకొండ ప్రవీణ్, మాజీ ఉప్ప సర్పంచ్ వెంకన్న,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష,కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు,సమ సుధాకర్,వేణు, బెలియా,కనుకుల రాంబాబు,తరాల సుధాకర్, బలు,బోడ విక్కి,బన్నిశెట్టి వెంకటేష్, బాల,శ్రీనివాస్,తోట అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కోట గుళ్ళలో నేడే శివ కళ్యాణ మహోత్సవం







**-శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన కోటగుళ్లు**

**-కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాటు**

**-ముఖ్యఅతిథిగా హాజరుకానున్న**

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయ రావు**

**గణపురం ఫిబ్రవరి 25 తరంగాలు.** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల లో నేడు శివ కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు నేడు బుధవారం నుండి 28 శుక్రవారం వరకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు శివరాత్రి పర్వదినం సందర్భంగా నేడు ఉదయం గణపతి పూజతో అర్చకులు గంగాధర్, నాగరాజులు కార్యక్రమాలకు అంకురార్పణ చేయనున్నారు మొదట గణపతి పూజతో పూజలు ప్రారంభం కానున్నాయి. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం మధ్యాహ్నం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ, రాత్రి 8 గంటలకు శివ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు శివరాత్రి మహోత్సవాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, పద్మ దంపతులు హాజరుకానుండగా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.












# పదవ తరగతి అనేది విద్యార్థులకు జీవితంలో పైస్థాయికి వెళ్ళడానికి మొదటి మెట్టు

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 25(తరంగాలు):** విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిని అధిరోహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.

మంగళవారం భువనగిరి పట్టణంలోని ఎంఎన్ఆర్ గార్డెన్ నందు ఎస్సీ ,ఎస్టీ ,బీసీ వసతి గృహ సంక్షేమ 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణ అవగాహన తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని, రాబోవు 23 రోజులలో పరీక్షలకు ప్రణాళిక వేసుకొని మంచిగా చదివి 100% శాతం ఉత్తీర్ణత పొంది జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు. పదవ తరగతి అనేది విద్యార్థులకు జీవితంలో పై స్థాయికి వెళ్ళడానికి మొదటి మెట్టు అని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు ఒకటికి రెండు సార్లు చదివి తనకు తానే అంకితభావంతో వ్రాసి





పరిశోధించుకోవాలన్నారు. ప్రభుత్వం సంక్షేమ హాస్టల్స్ లో మంచి భోజనం అందజేస్తున్నందున సమయానికి ఫుడ్ తిని జ్ఞాపకశక్తి పెంచుకొని మంచిగా చదవాళ్ళనారు. బీద కుటుంబం నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తలరాతలను మార్చేది చదువు ఒకటే మార్గం అని కలెక్టర్ హితవు పలికారు. మంచిగా చదువుకొని జిల్లాలో పదవ తరగతిలో ఎవ్వరైతే టాప్ మార్కులు సాధిస్తారో వారికి సైకిల్ బహుమతిగా ఇచ్చి తలిదండ్రుల, జిల్లా యంత్రాంగం సమక్షంలో పెద్ద ఎత్తున సన్మానం చేస్తామని కలెక్టర్ తెలిపారు.తదుపరి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువును ఇష్టంగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని, ఒక మంచి స్థాయికి ఎదగాలంటే మంచిగా చదివి జీవితంలో తలిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చాలన్నారు . పరీక్షలు దగ్గరకు వస్తున్నందున కష్టపడి పోటీ తత్వముతో చదివి మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్య శాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి నాగి రెడ్డి, వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, సాంఘిక సంక్షేమ అధికారి వసంతకుమారి, జేఏసీ చైర్మన్ ఎం ఉపేందర్ రెడ్డి, ఏ ఎస్ డబ్ల్యూ ఓ తారాబాయి, ఇంపాక్ట్ మోటివేషనల్ టీం,హేచ్చ్ డబ్ల్యూఓల ప్రెసిడెంట్ ఇమాన్యూల్, సెక్రెటరీ శైలజ, వసతి గృహ సంక్షేమ అధికారులు ఆనంద్, విజయశాంతి, రమాదేవి, సునీల్,సిబ్బంది పాల్గొన్నారు.

## జననీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 25(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ 2025 విచ్చేసినటువంటి మండల స్థాయి పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి జనని ఫౌండర్ కం చైర్మన్ మైదం భాస్కర్ మాట్లాడుతూ ఆలేరు మండల స్థాయిలో పదవ తరగతి విద్యార్థులు 223 మంది పాల్గొనడం ఇదే ప్రధమమని అన్నారు. విద్యార్థులు అందరూ పోటీతత్వం పెంచుకోవాలని ఈ టాలెంట్ టెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మా యొక్క ఈ టాలెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆలేరు మండలంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందరికీ విద్యార్థులకు అలాగే టాలెంట్ టెస్ట్ నిర్వహించడానికి వి ఆర్ కళాశాల ప్రాంగణం ఇచ్చినందుకు ప్రిన్సిపల్ అయ్యప్పకి పత్రికా విలేకరులకు మీడియా మిత్రులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. టాలెంట్ టెస్ట్ 2025 పరిశీలించిన తెలంగాణ గజిటెడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ట శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మరియు సంస్థ ప్రతినిధులు అధ్యక్షుడు పేరపు ఆనంద్, టాలెంటె టెస్ట్ కన్వీనర్ కుంతవత్ కమలాకర్, కోశాధికారి శ్రీకాంత్, జూకంటి సంపత్, ఎలగందుల శ్రీకాంత్, జూకంటి కృష్ణ,జూకంటి సిద్ధులు, పడకండి చంద్రశేఖర్, కుజ్జ ఉదయ్ ,కట కామోజు దీపక్ చారి, కొంతం రవి, కర్రే వికాస్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

**-ఖమ్మం అదనపు కలెక్టర్ కు టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మ జిల్లా కమిటీ వినతి**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 24(తరంగాలు) ఖమ్మం :** పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు త్వరగా పరిష్కరించాలని,కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి,ఉద్యోగుల మాదిరిగా అమలుచేయాలని కోరారు. జర్నలిస్తుల కంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలన్నారు .ప్రయివేటు,కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలని కోరారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందన్నారు. ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసిందని,వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని డిమాండ్ చేశారు.ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలుచేయాలని కోరారు.రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని విజ్ఞప్తి చేశారు.మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలన్నారు.అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలని కోరారు.ఖమ్మం జిల్లా అదనపు



కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజా గ్రీవెన్స్ కు ఎలక్ట్రానిక్ మీడియాను అనుమతించక పోవడాన్ని ఆక్షేపించారు.ప్రజా ప్రభుత్వానికి తలవంపులు తెచ్చే ఈ పద్ధతి మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల దయనీయ స్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం ప్రాసెస్ లో ఉందని,దీనిపై ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.అదనపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మోహన్ రావు, బాలకృష్ణ, సహాయ కార్యదర్శులు జక్కంపూడి కృష్ణ,నాగుల్ మీరా,నాయకులు పారుపల్లి కృష్ణారావు, బంకా వెంకటేష్, వీసారపు అంజయ్య,చేబ్రోలు నారాయణ,జర్నలిస్టులు ఎస్ కే సుభాను, ఉపేందర్, ధనాలకోట రవికుమార్,వేలాద్రి, ఎల్.వీరారెడ్డి, ఇరుగు వెంకటేశ్వర్లు,పడిశాల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.





## జయశ్రీ కుటుంబ సభ్యులకు పరామర్శ



**నర్సంపేట ఫిబ్రవరి 25 తరంగాలు:** ఇటీవల అనారోగ్యంతో మరణించిన గోగుల జయశ్రీ చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మంగళవారం పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులైన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమరెడ్డి మరియు వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు అందే శ్రీరాములు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, గుర్రం శ్రీరామ్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు ఉన్నారు.

### తెలంగాణ మహిళా అభివృద్ధి రాష్ట్ర అధ్యక్షురాలు బండ్రు శోభారాణిని సత్కరించిన నీడ్స్ స్వచ్ఛంద సంస్థ

### అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం మరియు కూనగళ్ల మల్లేశం

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 25(తరంగాలు):** హైద్రాబాద్ లోని తెలంగాణ మహిళా అభివృద్ధి రాష్ట్ర అధ్యక్షురాలు బండ్రు శోభ రాణిని యాదాద్రి భువనగిరి జిల్లా నీడ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మరియు కూనగళ్ల మల్లేశంలు మంగళవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి శాలువ పూల గుచ్ఛంతో ఘనంగా సత్కరించారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ దేవకి వాసుదేవరావు, నున్నా రవికుమార్ జిల్లా లో విస్తృత ప్రచారం.



**పాలేరు ఆర్సీ 25పిబ్రవరి (తరంగాలు ).** నల్గొండ .వరంగల్. ఖమ్మం జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సి అభ్యర్థి భారతీయ జనతా పార్టీ (టి పి.యు.ఎస్) తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం బలపరిచిన అభ్యర్థి శ్రీ పులి సర్వోత్తమ రెడ్డి . విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం పాలేరు నియోజకవర్గంలో పలు స్కూళ్లలో టీచర్స్ ని కలిసి వారిని మొదటి ప్రాధాన్యత ఓటుని పులి సర్వోత్తమ రెడ్డి సీరియల్ నెంబర్ ఒకటో నెంబర్ పై 1 అంకె వేసి వారిని బలపరిచి వారి విజయానికి మీరంతా సహకరించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు దేవకీ, వాసుదేవరావు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేరు ఇంచార్జ్ నున్నా రవికుమార్, జిల్లా కార్యదర్శి హట్యా నాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, గుండా ఉపేందర్ రెడ్డి, బద్దం వెంకటరెడ్డి, మహేందర్ నాయక్, మల్లారెడ్డి, మండల అధ్యక్షులు పుణ్యవతి, దాసరి వెంకటేశ్వర్లు,మట్టె రాములు , తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్సీ పోలింగ్ కు ఏర్పాట్లు పూర్తి





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**-తుది రాండమైజేషన్ ద్వారా పోలింగ్ సిబ్బంది కేటాయింపు పూర్తి**

**వరంగల్ ప్రతినిధి ,25 ఫిబ్రవరి, తరంగాలు:** ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో బ్యాలెట్ పేపర్ల పరిశీలన, పోలింగ్ సామాగ్రి పోలింగ్ కేంద్రాల వారిగా వేరు చేసి పంపిణీ చేస్తున్న తీరు ను పరిశీలించారు. అనంతరం పోలింగ్ సిబ్బంది తుది రాండామైజేషన్ కలెక్టర్ నిర్వహించి జిల్లాలోని 13 పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని కేటాయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు.ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 2352 మంది ఉన్నారని వివరించారు. 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీ.ఓ, ముగ్గురు ఓ.పీ.ఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియను జరిపిస్తుందని తెలిపారు.13 పోలింగ్ కేంద్రాలకు సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20 శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్ లో ఉంచామని, వీరికి పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లచే రెండు దఫాలుగా శిక్షణ అందించడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ పరిశీలకులు నిశితంగా పరిశీలన జరిపేలా వారికి కూడా శిక్షణ అందించామన్నారు.పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26 వ తేదీ సాయంత్రం లోపే చేరుకొని పోలింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది అక్కడి నుండి బ్యాలెట్ బాక్సులు,సామాగ్రిని తీసుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా 6 రూట్ లు,రవాణా సౌకర్యం, ఇతర అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చడం జరుగుతుందన్నారు. 27న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా,స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఎన్నికల పర్యవేక్షకులు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మీకు అండగా నిలుస్తా

**-ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా**

**-సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ వద్ద రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారికి ఎంపీ రఘురాం రెడ్డి అభయం**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 25(తరంగాలు)**
**ఖమ్మం సత్తుపల్లి:** తీవ్ర దుమ్ము, వాయు కాలుష్యానికి కారణమైన కిష్టారం వద్ద గల సింగరేణి ఓపెన్ కాస్ట్ శైలో బంకర్ ను తొలగించాలని కోరుతూ.. 16 రోజులుగా స్థానికులు రిలే నిరాహార దీక్ష చేస్తుండగా.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మంగళవారం ఆ శిబిరాన్ని సందర్శించారు.తీవ్ర అనారోగ్యం పాలవుతున్నామని.. వారు తెలపగా ఎంపీ స్పందిస్తూ...ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి.. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అభయమిచ్చారు. ఉపముఖ్యమంత్రి,జిల్లా మంత్రుల దృష్టికి తీసుకెళ్లాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు,కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కుమార్ పై ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలి

**టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**వరంగల్ ప్రతినిధి, 25ఫిబ్రవరి, తరంగాలు :** కాంగ్రెస్ పార్టీని పాకిస్తాన్ తో పోల్చుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.దేశం కోసం సర్వం దార పోసిన కాంగ్రెస్ పార్టీ ని పాకిస్థాన్ తో పోల్చడం సరైన పద్ధతి కాదన్నారు.దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఒక్క బీజేపీ నేతను సూచించాలని సంజయ్ కుమార్ కు సవాల్ చేశారు. బిజెపి బీసీ వ్యతిరేక పార్టీ అని తేలిపోయిందని బండి సంజయ్ కుమార్ కు దమ్ముంటే మోడీని ఒప్పించి దేశంలో కుల గణన చేయించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ కుమార్ తక్షణమే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని వెంకట రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.




# పెండింగ్ బిల్లులు చెల్లించి పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలి

**-కార్యదర్శులపై గ్రామపంచాయతీల నిర్వహణ భారం**
**-కలెక్టర్ డా.సత్య శారదకు వినతిపత్రం సమర్పించిన పంచాయతీ కార్యదర్శులు**

**వర్ధన్నపేట,25ఫిబ్రవరి, తరంగాలు :** పెండింగ్ లో ఉన్న బిల్లుల చెల్లింపుతో పాటు నూతనంగా గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ యాకుబ్ నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మంగళవారం వరంగల్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ యాకుబ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవిని కలిసి వినతిపత్రం సమర్పించారు.



అనంతరం యాకుబ్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య గ్రామపంచాయతీలలో నిధుల లేమి,పెండింగ్ చెక్కుల చెల్లింపులు ఫిబ్రవరి/2024 నుండి నేటి వరకు ప్రభుత్వం నుండి నిధుల విడుదల కావడం లేదన్నారు.తద్వారా గ్రామ పంచాయతీల నిర్వహణ భారం పంచాయతీ కార్యదర్శుల పై పడిందని గత సంవత్సర కాలం నుండి ట్రాక్టర్ నిర్వహణకు డీజిల్, ట్రాక్టర్ రిపేర్,త్రాగునిటీ పైపుల లీకేజిల మరమ్మత్తు, గేట్ వాల్,హ్యాండ్ పంపు,మోటర్ ల నిర్వహణ,వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ భారంగా మారిందని వాపోయారు.ఫిబ్రవరి 28 లోపు పెండింగ్ చెక్కులు చెల్లింపులు, గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) సంధ్యారాణి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన లకు వినతిపత్రం అందజేసి తమ గోడును విలపించుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ వరంగల్ జిల్లా కార్యదర్శి దయ్యాల సదానందం, అసోసియేట్ అధ్యక్షులు పోలు రాజేంద్ర ప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ ధర్మేందర్,వరంగల్ జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాన్ పాక ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కలెక్టర్

**-ప్రధానోపాధ్యాయురాలు ఎలిజబెత్ రాణి ప్రవర్తనపై పలు ఫిర్యాదులు**
**-ప్రధానోపాధ్యాయులు ప్రవర్తన పై విద్యార్థులు,తోటి ఉపాధ్యాయులతో ఆరా**
**-ప్రవర్తన సరిగా లేకపోవడం తో పాటు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించడం లేదని గుర్తించిన కలెక్టర్**
**-ప్రధానోపాధ్యాయురాలి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించిన**
**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**









**వరంగల్ ప్రతినిధి,25 ఫిబ్రవరి, తరంగాలు** గీసుకొండ మండలం జాన్ పాక ప్రభుత్వ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించారు. ప్రధానోపాధ్యాయురాలు ఎలిజబెత్ రాణి ప్రవర్తనపై పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయులు ప్రవర్తన పై ఆరా తీశారు. విద్యార్థులతో,తోటి ఉపాధ్యాయులతో ప్రవర్తన సరిగా లేదని,విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించడం లేదని కలెక్టర్ గుర్తించి ఈ పాఠశాల నుండి ప్రధానోపాధ్యాయురాలిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్,మండల విద్యాశాఖ అధికారి ఉన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట ఫిబ్రవరి 25 తరంగాలు:** దుగ్గొండి మండల మాజీ జెడ్పిటిసి ఆరె సుదర్శన్ రెడ్డి రమాదేవి ల కుమారుడు వీర రాఘవరెడ్డి హిమబిందు ల వివాహ రిసెప్షన్ గీసుగొండ మండలం పిడిఆర్ ఫంక్షన్ హాల్లో జరగగా వేడుకకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, గీసుగొండ మాజీ జడ్పిటిసి పోలీస్ ధర్మారావు, మాజీ ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్, మాజీ ప్రజాప్రతినిధులు, క్లస్టర్ బాధ్యులు, బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన ఆలయ చైర్మన్ గుండెగానీ అయిలయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 25(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో నేడు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ మహాశివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు, ఆత్మకూరు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరనీ, ఆ శ్రీ రామలింగేశ్వర స్వామి కరుణా కటాక్షం ఆ దేవదేవుని చల్లని ఆశీస్సులు గ్రామ ప్రజలు అందరిపై ఉండాలని ఆ స్వామి వారిని ప్రార్థించినట్లు తెలియజేసారు.

# ఆపదలో అండగా ఇంజ నరేష్ ఇంజ నర్సయ్య ఫౌండేషన్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 25(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కాల్వపల్లీ గ్రామంలో ఇంజ యాదగిరి అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్ ఇంజ నరేష్ అంత్యక్రియల నిమిత్తం 5,000 రుపాయలు ఇంజ యాదగిరి కుటుంబ సభ్యులైన ఇంజ బాబుకి అందజేశారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళ్లెం పాండు, ఇంజ శ్రీరాములు, చేర్యాల నాగయ్య, ఇంజ ఎల్లయ్య, చేర్యాల లక్ష్మయ్య, ఇంజ కృష్ణ ,ఇంజ దాస్, ఇంజ గణేష్ ,ఇంజ బాల్ రామ్,చేర్యాల నరేష్, కాంగ్రెస్ పార్టీ కాల్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, బూడిద భాస్కర్, చేర్యాల వినోద్ కుమార్, ఇంజ కుమార్, ఇంజ కర్ణకర్ ,ఇంజ వినయ్, ఇంజ ఏసు, చేర్యాల నరేష్ ,ఇంజ స్వామి, వేల్పుల జయంత్ ,ఇంజ కార్తీక్, ఇంజ పవన్ ,కాల్వపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.